క్లుప్తంగా

అల్లాదుర్గంలో నిలిచిన కొనుగోళ్లు

పేరుకుపోయిన ధాన్యం నిల్వలు



అల్లాదుర్గం కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం

అల్లాదుర్గం(మెదక్): కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. లారీలు లేకపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 15 రోజులకు ఒక లారీ మాత్రమే వస్తుందని, ఇలా అయితే ఇంకెన్ని రోజులు కేంద్రం వద్దే ఉండాలని ప్రశ్నించారు. లారీలు రాకుంటే తామేమి చేయలేమని పీఏసీఎస్ సిబ్బంది చెబుతున్నారని వాపోయారు. అల్లాదుర్గంలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో 20 లారీల ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉంది. 15 రోజుల క్రితం తూకం వేసి మిల్లుకు పంపితే, ఇప్పుడు 4 క్వింటాళ్ల ధాన్యం తక్కువ ఉందని మిల్లర్లు చెప్పారని రైతులు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం త్వరగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.

బీరప్ప ఉత్సవాల్లో ఎమ్మెల్యే పూజలు



ఉత్సవాల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట(మెదక్): మండలంలోని పాత లింగాయపల్లిలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాల్లో మంగళవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

వెల్దుర్తి(తూప్రాన్): ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ. మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దుర్గపతి, యాదయ్య, శ్రీనివాస్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోటమ్మ ఉత్సవాలు



బోనాలతో గ్రామస్తులు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని బూర్గుపల్లిలో కోటమ్మ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం గ్రామ పురవీధులగుండా శివసత్తుల నృత్యాలు, కేరింతలు, మంగళవాయిద్యాల మధ్య మహిళలు భారీ సంఖ్యలో బోనాలతో తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు. సాయంత్రం ఆలయం చుట్టూ ఎడ్లబండ్లను ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్‌లో గౌడసంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయం ఆయిదవ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామస్తులు అమ్మవారికి బోనాలు తీసి మొక్కులు తీర్చుకున్నారు. గౌడసంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అచ్చంపేటకు బస్సు సౌకర్యం

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని అచ్చంపేట, హకీంపేట, గోపాలకృష్ణాపురం గ్రామాల మీదుగా తూప్రాన్ వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలంటూ ఎంపీపీ స్వరూప ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఇటీవల ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే ఆయా గ్రామాల మీదుగా బస్సు సర్వీస్ నడపాలంటూ మెదక్ డిపో అధికారులను ఆదేశించడంతో మంగళవారం మెదక్ నుంచి ఉప్పులింగాపూర్‌తో పాటు ఆయా గ్రామాల మీదుగా తూప్రాన్ వరకు బస్సు సర్వీస్ ప్రారంభించారు. ప్రతీ రోజు ఉదయం మెదక్ నుంచి తూప్రాన్‌కు వెళ్తుందని, సాయంత్రం తూప్రాన్ నుంచి మెదక్ తిరిగి వెళ్తుందన్నారు. గ్రామాలకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి



నర్సాపూర్: సమావేశమైన అధికారులు, కౌన్సిలర్లు

నర్సాపూర్: జూన్ 2 నుంచి చేపట్టాల్సిన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్ కౌన్సిలర్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన సమీక్షలో ఎంపీడీఓ శంకర్, కార్యదర్శులు, సర్పంచ్, ఎంపీటీసీలు, ఎంపీపీ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ తులసీరాం, ఏఓ రాజేశ్, ఎంపీఓ సయ్యద్, ఏపీఎం నాగరాజు, ఇరిగేషన్ ఏఈ తిలక్‌రాజ్, సర్పంచ్‌లు మల్లేశం, రంజిత్, ఎంపీటీసీ దశరథ్, ఏఈఓలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన సమీక్షలో ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా, ఎంపీఓ విఠల్‌రెడ్డి, ఎంపీటీసీలు వీణసుభాష్‌గౌడ్, స్వప్నరాజేష్, సర్పంచ్‌లు కుంట్ల రాములు, నరేశ్, నాయకులు విఠల్‌గౌడ్, సూర్యప్రకాష్ తదితరులున్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

రామాయంపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సునకు హాజరుకాని పలు శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని నార్సింగి జెడ్పీటీసీ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. నార్సింగి ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంపీడీఓ ఆనందమేరి, తహసీల్దార్ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుజాత, మండల ప్రత్యేక అధికారిణి బ్రహ్మాజీ, ఎస్ఐ నర్సింలు, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరయ్యారు.



రామాయంపేట(మెదక్): మాట్లాడుతున్న నార్సింగి ఎంపీపీ సబిత



కొల్చారం(నర్సాపూర్): మాట్లాడుతున్న ఎంపీపీ మంజుల

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో నిర్వహించిన సమీక్షలో ఎంపీపీ మంజుల, ఎంపీపీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఎంపీఓ కృష్ణవేణి, గ్రామాల సర్పంచ్‌లు ప్రాదేశిక సభ్యులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ నవనీత, అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీఓ యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, ఏఓ రాజశేఖర్, కోఆప్షన్ మెంబర్ మునావర్, ఏఎస్ఐ చంద్రమోహన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ స్వప్న, మండల ప్రత్యేక అధికారి జేమ్లా నాయక్, ఎంపీడీఓ భారతి, ఎస్ఐ రమేశ్, ఎమ్మార్వో హర్దీప్ సింగ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీధర్ చారి, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏంపీఓ రియాజ్ దీన్, ఎంపీఓ పాలు, ఏపీఎం, రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలకేంద్రం మాసాయిపేటలో నిర్వహించిన సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఏఓ రాజశేఖర్, గిర్దావర్ ధన్‌సింగ్, సర్పంచ్ శంకర్ పాల్గొన్నారు.

చేసిన పనులకే బిల్లులులేవు

- దశాబ్ది ఉత్సవాలు ఎలా జరపాలి
- సన్నాహక సమావేశంలో సర్పంచ్‌ల ఆగ్రహం



అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచ్ లక్ష్మణ్ తదితరులు

చిన్నశంకరంపేట(మెదక్): చేసిన పనులకే బిల్లులు రాలేవు.. ఇక తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఎలా నిర్వహించాలని మండలంలోని పలువురు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం చిన్న శంకరంపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి విజయ్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే వివిధ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు గ్రామ సర్పంచ్‌లు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలకు సర్పంచ్‌లు నిధులు అందించాలని, ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుందని తెలిపారు. దీంతో రుద్రారం సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం రూ. 6 వేలు అందించిందని, మాకు రూ. 36 వేలు ఖర్చు అయిందని మిగతా డబ్బులు ఎవరిస్తారని ప్రశ్నించారు. చెట్లు పెట్టి, వాటిని రక్షించమంటారు. ఇందుకు లక్షల్లో ఖర్చు చేస్తే ఇప్పటికీ బిల్లులు రావడంలేదని ప్రశ్నించారు. బిల్లులు ఇవ్వరు కాని సర్పంచ్‌లకు పనులు చేయలేదని నోటీస్‌లు ఇవ్వడం ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు. చందంపేట సర్పంచ్ ఎం తప్పుచేశారని నోటీస్ ఇచ్చారని నిలదీశారు. అంబాజీపేట సర్పంచ్ సాయిలు, మల్లుపల్లి, చందాపూర్ సర్పంచ్‌లు సైతం అధికారుల తీరుపై మండిపడ్డారు. సొంత నిధులు ఖర్చుచేసి పనులు చేస్తే బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి విజయ్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల నిర్వహణను గ్రామాల్లో వేడుకల నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ మహేందర్‌గౌడ్, ఎంపీఓ గిరిధర్‌రెడ్డి, ఏఓ లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

సమావేశానికి రండి.. ప్లీజ్

- దశాబ్ది ఉత్సవాల సమీక్షకు ప్రజాప్రతినిధులు దూరం
- బీఆర్ఎస్ పార్టీ నేతలే ఎక్కువ



అల్లాదుర్గంలో దశాబ్ది ఉత్సవాల సమీక్షకు హాజరైన ఇద్దరు సర్పంచ్‌లు

అల్లాదుర్గం(మెదక్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పండగలా నిర్వహించేందుకు కృషి చేస్తుంది. జూన్ 2 నుంచి 22 వరకు ఉత్సవాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఉత్సవాల సన్నాహక సమావేశానికి ప్రజాప్రతినిధులు రాకపోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఫోన్లు చేసి వేడుకుంటున్న స్పందన లేదు. ఈ సంఘటన మంగళవారం అల్లాదుర్గంలో చోటు చేసుకుంది.

- అల్లాదుర్గం ఐకేపీ కార్యాలయంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో దశాబ్ది ఉత్సవాలపై ఎంపీడీఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఉత్సవాలను విజయవంతం చేయాడానికి సలహాలు ఇచ్చేందుకు సమావేశం ఏర్పాటు చేశారు.
- ఈ సమావేశానికి ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ శంకర్, వ్యవసాయ, ఇరిగేషన్, తహసీల్దార్ వచ్చారు.
- మండలంలో 16 మంది సర్పంచ్‌లు, 9 మంది ఎంపీటీసీలు ఉన్నారు. ఈ సమావేశానికి ఇద్దరు సర్పంచ్‌లు, ఒక ఎంపీటీసీ మాత్రమే హాజరయ్యారు. ఉత్సవాల నిర్వహణకు ప్రజాప్రతినిధులు సహకరించక పోవడంతో ఎలా నిర్వహించాలో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించాల్సి ఉండటంతో డబ్బులు ఎలా అంటూ కార్యదర్శులు, సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు. డబ్బులు లేకుంటే తమేమి చేయలేమని కార్యదర్శులు చెప్పడం గమనార్హం.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న యువసేన యూత్ సభ్యులు

కౌడిపల్లి(నర్సాపూర్): నిత్యం జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కౌడిపల్లి యువసేన యూత్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం యూత్ అధ్యక్షుడు నవీన్, ప్రధాన కార్యదర్శి సందీప్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. 765డీ జాతీయ రహదారి నిర్మాణంలో పలు లోపాలు ఉన్నాయన్నారు. ఎత్తు పల్లాలు సరిచేయకపోవడం, మలుపు అలాగే ఉండటం, స్పీడ్ లిమిట్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల మహ్మద్‌నగర్‌గేట్, చిన్నచింతకుంట, అంతారం, కొల్చారం, నాగ్సాన్‌పల్లి సమీపంలో జరిగి ప్రమాదంలో 12 మంది చనిపోగా, చాలామందికి గాయాలయ్యాయన్నారు. కార్యక్రమంలో మురళి, రాజు, రాజశేఖర్, గిరి, మహేశ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



ఎల్ఓసీ అందజేస్తున్న సునీతారెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): ఆపద సమయంలో మెరుగైన వైద్య సేవలు పొందడానికి సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరంలాంటిదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లాకు చెందిన భరత్‌కుమార్(22) అనే యువకుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని బాధిత కుటుంబ సభ్యుల పరిస్థితిని సునీతారెడ్డి దృష్టికి మాసాయిపేట గ్రామానికి చెందిన సిద్దిరాములుగౌడ్ తీసుకెళ్లాడు. దీంతో ఆమె యువకుడి చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి రూ.2.50లక్షలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్ఓసీని మంగళవారం సునీతారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేయాలని మాసాయిపేట మాజీ ఎంపీటీసీ సిద్దిరాములుగౌడ్‌కు అందజేశారు.

జూన్ 5న ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమిపూజ



మాట్లాడుతున్న రామకిష్టయ్య

చిన్నశంకరంపేట(మెదక్): జిల్లా కేంద్రంలో నిర్మించే ముదిరాజ్ భవన నిర్మాణ భూమిపూజకు ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో తరలిరావాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మానెగల్ల రామకిష్టయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. జూన్ 5న మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు, శాసన మండలి ఉప సభాపతి బండ ప్రకాష్, మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, చింతల నర్సింలు, లక్ష్మణ్, చిన్నశంకరంపేట ముదిరాజ్ సంఘం నాయకులు రాధాకిషన్, బాబు, పెంటయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ రూరల్: విద్యుత్ షార్ట్‌తో ప్రమాదవశాత్తు ఓ నివాస పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మెదక్ మండలం సంగాయిగూడ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దబాయి తండాలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన శ్రీను నాయక్ నివాస గృహం విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకొని పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో నిత్యావసర సరుకులు, వస్తువులు కాలిపోయి నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని వారికి బాసటగా నిలిచారు. బాధిత కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయడంతో పాటు తక్షణ సాయం కింద రూ. 5వేలు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యమున, సర్పంచ్‌లు ప్రభాకర్, వెంకటేశ్, రవి తదితరులు ఉన్నారు.

బ్రాహ్మణ సదన్ ప్రారంభానికి తరలిరావాలి



మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులోని గోపనపల్లిలో నూతనంగా నిర్మించిన బ్రాహ్మణ సదన్ ప్రారంభానికి మండలం నుంచి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో తరలి రావాలని బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ మండల అధ్యక్షుడు రామచంద్రచారి, నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షుడు కిషన్‌రావు దేశ్‌పాండే, గౌరవాధ్యక్షుడు కృష్ణశర్మ అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బ్రాహ్మణ సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి బ్రాహ్మణులను ఆదుకుంటున్నారన్నారు. సంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు సురేష్ జోషిగారి ఆదేశాల మేరకు అన్ని గ్రామాల నుంచి బుధవారం గోపనపల్లిలో ప్రారంభించే బ్రాహ్మణ సదన్‌కు బ్రాహ్మణులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. కార్యక్రమంలో నారాయణ ఖేడ్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు, సభ్యులు రాము, అనంతరాజ శర్మ, సంతోష్ శర్మ, ఫణిందర్, రంగారావు, నాగరాజ్ శర్మ, మహేశ్‌శర్మ, అభిలాష్, రామాచారి, సంగమేశ్వర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఇబ్బంది పడుతుంటే ఉత్సవాలా ?



అధికారులను నిలదీస్తున్న నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలో నెల రోజులుగా సక్రమంగా ధాన్యం కొనుగోళ్లు జరగక, లారీలు రాక, మిల్లర్లు తొందరగా ధాన్యాన్ని దించుకోక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే ఉత్సవాలు జరుపుకుంటారా అని బీఆర్ఎస్ నాయకులు అధికారులపై ఫైర్ అయ్యారు. మంగళవారం చిలప్‌చెడ్‌లో గల రైతువేదిక భవనంలో ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, తహసీల్దార్ ముసాద్దీక్ ఆధ్వర్యంలో వచ్చే నెల 2 నుంచి నిర్వహించే రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఉత్సవాల నిర్వహణపై మాట్లాడుతుండగా.. బీఆర్ఎస్ నాయకులు కల్పించుకొని ధాన్యం కొనుగోలు విషయంలో రైతుల ఇబ్బందులకు గురవుతున్నారని, ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కరించి, ఆ తర్వాత ఉత్సవాలు జరపాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ ముసాద్దీక్ మాట్లాడుతూ.. రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సభ్యుడు రాజిరెడ్డి, ఏఓ బాల్‌రెడ్డి, ఎస్ఐ మహ్మద్‌గౌస్, విద్యుత్ శాఖ ఏఈ రాంబాబు, ఏఈఓలు భూపాల్, రమ్య, ఏపీఓ శ్యాంకుమార్, ఏపీఎం ప్రేమలత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ, నాయకులు, అధికారులు

రామాయంపేట(మెదక్): రైతు దినోత్సవం సందర్భంగా జూన్ మూడున నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నార్సింగి జెడ్పీటీసీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. నార్సింగి, శేరిపల్లిలో రైతు వేదికలను విద్యుద్దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరించాలని సూచించారు. రైతు దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు శంకర్‌గౌడ్, నార్సింగి సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ సత్యనారాయణ, తహసీల్దార్ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయాల ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ధ్వజస్తంభాన్ని ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

నర్సాపూర్ రూరల్: మండలంలోని ఎర్రకుంట తండాలో సేవాలాల్, జగదాంబ ఆలయాల వద్ద మంగళవారం తండావాసులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ధ్వజస్తంభ ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఆలయానికి తీసుకొచ్చి ధ్వజస్తంభ ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో ఎర్రకుంట సర్పంచ్ శాంతి, ఉపసర్పంచ్ పూల్‌సింగ్, రాజేందర్ నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

'గౌడ కుటుంబీకుల బాధ్యత నాదే'

పాపన్నపేట(మెదక్): ఇటీవల కొల్చారం రోడ్డు ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబీకుల బాధ్యత నాదేనని మైనంపల్లి సోషల్ సర్వీస్ చైర్మన్ రోహిత్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన దుర్గాగౌడ్ కుటుంబీకులను మంగళవారం ఎల్లాపూర్ గ్రామంలో పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.10 వేలు తక్షణ సహాయం అందించారు. బాధిత కుటుంబీకుల పిల్లలు నిశ్వంత్, నిశ్విత్‌ల చదువు పూర్తి బాధ్యత తనదే నన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, సిద్ధయ్య, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ వాదులు తిరిగి రావాలి'

రామాయంపేట(మెదక్): పలు కారణాలతో పార్టీని వీడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తిరిగి పార్టీలో చేరాలని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడి పిలుపుమేరకు ఇప్పటికే చాలా మంది తిరిగి పార్టీలోకి వచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలను సిద్ధంగా ఉన్నారని పిలుపునిచ్చారు.

'అనుమతులు లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి'

తూప్రాన్: జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తూ, విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నడుపుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం

చేగుంట(తూప్రాన్): ఐదో జూనియర్ రగ్బీ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారుడు అరవింద్‌కు దుబ్బాక బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్ ఆర్థికసాయం అందించారు. మెదక్ జిల్లా జట్టు నుంచి సూర్యపేటలో జరిగే రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు వెళ్తున్న అరవింద్ ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న నాయకులు గోవింద్ క్రీడాకారుడికి ప్రయాణ ఖర్చులను అందించారు. కార్యక్రమంలో బీజేపీ సోషల్‌మీడియా కన్వీనర్ నాగరాజు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బగలాముఖీ ఆలయంలో పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు సంతోష్‌శర్మ అమ్మవారికి అభిషేకం చేశారు. శివ్వంపేటకు చెందిన వంజరి గౌరిశంకర్ బగలాముఖీ ఆలయ ట్రస్ట్‌కు రూ.11 వేల 116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పౌరహక్కులపై అవగాహన

నిజాంపేట(మెదక్): మండలంలోని కల్వకుంట గ్రామంలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం రెవెన్యూ అధికారుల సమక్షంలో ఆర్ఐ గంగాధర్ గౌడ్, గ్రామ కార్యదర్శి కవిత పౌరహక్కులపై అవగాహన కల్పించారు. మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మాజీ జెట్పీటీసీ లింగన్నగారి మల్లప్ప మంగళవారం మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని యూసుఫ్‌పేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయనతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెద్దశంకరంపేట(మెదక్): గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న వర్కర్లు, కారోబార్స్, బిల్‌కలెక్టర్లు, స్వీపర్స్, ఎలక్ట్రీషియన్లు, వాటర్‌మెన్, డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ మండల అధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసాకు వినతి పత్రం అందజేశారు. జీవయ్య, లక్ష్మయ్య, లాలయ్య, బేతయ్య, రత్నయ్య తదితరులున్నారు.

గుప్త నిధుల తవ్వకాలపై పోలీసుల విచారణ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మాసాగర్ వ్యవసాయ పొలంలో గుప్త నిధులు తవ్వుతున్నట్లు ప్రచారం జరగడంతో పోలీసులు విచారణ చేస్తున్నారు. మండలంలోని ధర్మాసాగర్ గ్రామ శివారులోని సమితికుంట సమీపంలో గ్రామానికి చెందిన కుమ్మరి పోచయ్య వ్యవసాయ పొలంలో గుప్త నిధులు కోసం తవ్వకాలు చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. దీంతో మంగళవారం ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు రైతు పొలం వద్దకు వెళ్లి పరిశీలించారు. పొలంలో పెద్ద పెద్ద లోతైన గుంతలు తీసి ఉన్నాయి. జేసీబీ సహాయంతో పక్షం రోజులుగా రాత్రిపూట తవ్వకాలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో పొలం యజమానిని పోలీసులు విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భగీరథ నీరు లీకేజీ



రేగోడ్(మెదక్): మండలంలోని పోచారం గ్రామం సమీపంలో సుమారు వారం రోజులుగా మిషన్ భగీరథ నీళ్ల లీకేజీ అవుతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. లీకేజీ నీళ్ల సరఫరా కారణంగా రోగాలు వస్తాయోమోనని భయంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేయాల్సి ఉన్నా.. స్పందించకపోవడం ఏమిటో జిల్లా అధికారులు తేల్చాల్సి ఉంది. ఈ విషయమై సంబంధిత ఏఈ రవికుమార్ వద్ద మంగళవారం ప్రస్తావించగా.. లీకేజీ విషయం తనదృష్టికి వచ్చిందని, త్వరలో మరమ్మతులు చేయిస్తానన్నారు.